


# జిల్లాలో నెల రోజుల పాటు పోలీసు యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి2,ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని మార్చి31వ తేది వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.కావున పోలీస్ అధికారులు మందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు,ప్రజాప్రతినిదులు,ధర్నాలు,రాస్తారోకోలు ,నిరసనలు ,ర్యాలీలు ,పబ్లిక్ మీటింగ్‌లు సభలు,సమావేశాలు నిర్వహించరాదని,శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రజాధనానికి నష్టం కలిగే ఏ విధమైన చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు చేపట్టకూడదని ఎస్పీ తెలిపారు.జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీస్ వారికి సహకరించాలని అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# పోలీస్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి2,ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పని చేసిన దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి పురస్కరించుకొని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాయలంలో శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ,పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,వికారాబాద్ డిఎస్పీ నర్సింహులు, ఎఆర్ డిఎస్పీ వీరేష్,ఇన్స్‌పెక్టర్‌లు, ఆర్‌ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పోలీస్ అధికారులు

# నేడు జిల్లాలో పల్స్ పోలియో

## ఐదేళ్లలోపు పిల్లలందరికీ చుక్కలు వేయించాలి

## మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి

## జిల్లాలో 1093 పల్స్‌పోలియో కేంద్రాల ఏర్పాటు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 2, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ పల్స్‌పోలియో కార్యక్రమం ఆదివారం (3న) ఉదయం 7నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతున్నందున ఐదేళ్లలోపు పిల్లలందరికి పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి ప్రజలను కోరారు. శనివారం ఆయన మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎం అండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో మాట్లాడుతూ 3న ఆదివారం గ్రామాల్లోని, పట్టణాల్లోని బూత్ కేంద్రాల్లో, 4,5,6తేదీల లో మిగిలిన వారికి ఇంటింటా పర్యటించి పల్స్‌పోలియో చుక్కలు పిల్లలకు వేయటం జరుగుతుందని, చుక్కలు వేసుకున్న పిల్లల చిటికన వేలుకు ఇంకు వేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని 100శాతం విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగ 1093పల్స్‌పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లాలో ఐదేళ్లలోపు (0-5)వయస్సు పిల్లలు 4,87,253మంది ఉన్నట్లు, వలస ప్రాంతాలు నివాసాలు ఉంటున్నవి 252 ఉన్నట్లు, 3,842మంది హెచ్‌ఆర్‌సైట్స్ ఉన్నట్లు తెలిపారు. పల్స్‌పోలియో చుక్కలు వేయటానికి 39మొబైల్ టీమ్స్ (ఆర్టీసిబస్‌స్టేషన్స్, రైల్వేస్టేషన్స్) ఇటుకబట్టీలు వలస ప్రాంతాల వారి కోసం పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయటానికి ప్రత్యేకంగ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. 148వాహనాలు 109రూట్స్‌లో అదే విధంగ 39మొబైల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం పల్స్‌పోలియో కేంద్రాలలో ప్రతి బూత్‌లో 4మంది సిబ్బంది ఉంటారని అన్నారు. 4,5,6తేదీల్లో ఇంటింటా ఇద్దరు పర్యటించి మిగిలిపోయిన పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయటం జరుగుతుందన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వాహణ కోసం బూత్‌లలో 4,372మంది చుక్కలు వేస్తారని, 109మంది సూపర్‌వైజర్స్ పర్యవేక్షిస్తారని అన్నారు. మొబైల్ టీమ్స్‌లో 78మంది, ఎఎన్ఎంలు 271మంది, ఆశావర్కర్లు 1260 మంది, అంగన్‌వాడి కేంద్రాల వారు 771మంది, వలంటీర్లు 2,258మంది, మొత్తం సిబ్బంది 4,560మంది విధుల్లో పాల్గొంటున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, యువకులు, మహిళలు, వలంటీర్లు అందరు పాల్గొని పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐదేళ్లలోపు పిల్లలందరికి చుక్కలు వేయించాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి కోరారు. పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కూడ ఆన్‌లైన్ చేయటం జరుగుతుందన్నారు. పోలియో మహమ్మారి నివారణ కోసం ముందస్తుగానే అదనంగ పల్స్‌పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని ఆయన అన్నారు. దీనిలో డిఐఓ డాక్టర్ సరస్వతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ రఘునాధస్వామి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని వివరిస్తున్న దృశ్యం, పాల్గొన్న డిఐఓ డాక్టర్ సరస్వతి, సిబ్బంది తదితరులు


అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

# పెండింగ్‌లో ఉన్న భూసమస్యల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

## అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**ధారూర్, మార్చి 2 ప్రభాతవార్త** పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ధరణి ప్రక్షాళనలో భాగంగా ఈ నెల 9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా రెండు బృందాలను ఏర్పాటుచేసి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీ లించి ప్రజలకు భూ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారుల ను ఆదేశించారు. లబ్దిదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సజీదా బేగం, నయాబు తహసీల్దార్ విజయ్‌కుమార్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరేష్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సుకోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి శ్రీపాదరావు

## జిల్లా కలెక్టర్ కె.శశాంక


శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 2 ప్రభాతవార్త :** ప్రజా శ్రేయస్సుకోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ శాసన సభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహానీయుల జయంతి,వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాచారం కోఆపరేటివ్ సొసైటిని సందర్శించిన ఐడిడి బృందం


చైర్మన్‌తో పిఎసిఎస్ సేల్ బృందం సభ్యులు ఐడిడి మేనేజర్లు

**యాచారం మార్చి2,ప్రభాతవార్త:** యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఇన్‌స్టూట్యూషన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ పిఎసిఎస్ సెల్ బృందం సభ్యులు శనివారం సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్‌లో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తూ వచ్చిన జీవో ఆధారంగా వారి వేతనాలను వారికి హెచ్‌ఆర్ తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిఎసిఎస్ కన్సల్టెన్సీ సభ్యులు నరసింహా రెడ్డి, ఆధ్వర్యంలో చైర్మన్ రాజేందర్ రెడ్డి,సివో నాగరాజుతో సమావేశమై సంస్థలో అభివృద్ధి తదితర అంశాలపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# 8 నుండి టీఎస్‌పిఎస్ గ్రూప్-1 ఉచిత కోచింగ్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి2,ప్రభాతవార్త :** మార్చి 8 నుండి టీఎస్ పిఎస్ గ్రూప్-1 ఉచిత కోచింగ్ నిర్వహించనున్నట్లు టిఎస్ బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత కోచింగ్‌ను టిఎస్ బిసి స్టడీ సర్కిల్ ,రోడ్డు నెంబర్ 8,లక్ష్మీ నగర్ కాలనీ, సైదాబాద్,హైదరాబాద్ నందు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 3 నుండి 7వ తేది వరకు నేరుగాపై చిరునామాలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు.గ్రాడ్యుయేషన్ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా ,రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.మరిన్ని వివరాలకు 040-24071178,040- 27077929 నంబర్లలో సంప్రదించాల్సిందిగా ఆయన తెలిపారు.

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాకతో కొండకల్ శరవేగంగా అభివృద్ధి

## మాజీ మంత్రి టి.హరీష్‌రావు

**శంకర్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కొండకల్ గ్రామం వద్ద రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని రాష్ట్ర మాజీ మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో దూరదృష్టితో హైదరాబాద్ నగరం శివారు నలుచెరలా అభివృద్ధి విస్తరించే విధంగా పరిశ్రమల స్థాపనకు పునాది వేశారని గుర్తు చేశారు. కొండకల్ గ్రామంలో ఎంపిటిసి బద్దం సురేందర్‌రెడ్డి సహకారంతో నిర్మించిన 43 అడుగుల శ్రీ అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ మంత్రి హరీష్‌రావు, చిన్న శ్రీమన్నారాయణస్వామి పాల్గొని శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కావడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. ఇక్కడ కోచ్ ఫ్యాక్టరీ రావడానికి కారణం స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య కృషి కూడా ఎంతో ఉందని అన్నారు. నగర శివారులోని కొండకల్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూస్తుంటే హైదరాబాద్ నగరంలో ఉన్నట్లే ఉందని అన్నారు. తెలంగాణలో ఆంజనేయస్వామి లేని గుడి లేని ఊరు ఉండదని, తాను ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని హరీష్‌రావు అన్నారు. ప్రతి రోజు ఉదయం హనుమాన్ చాలీసా చదివి బయటకు వస్తానని తెలిపారు. హనుమాన్ అందరి వాడని, అందరు హనుమాన్ చాలీసా చదువుకుని ఆయన గుడికి వెళ్లి దర్శించుకోవాలని అన్నారు. గ్రామస్తులు అందరికి అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్, జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, భూపాల్, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


కొండకల్‌లో నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు

# మేడ్చల్‌లోని అటవీ ప్రాంతంలో చెలరేగిన మంటలు


మేడ్చల్ పారిశ్రామిక వాడ సమీపంలోని అటవీ ప్రాంతంలో మండుతున్న మంటలు

**మేడ్చల్, మార్చి 2. ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని అటవీ ప్రాంతంలో మంటలు అంటుకుని ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని పారిశ్రామిక వాడకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం మంటలు చెలరేగాయి. ఎండి రాలిన టేకు చెట్ల ఆకులతో పాటు గడ్డి, ముళ్ల చెట్లు ఎండిపోయి ఉండటంతో మంటలు ఒక్కసారిగా ఆవరించి ఎగిసిపడ్డాయి. దీంతో మేడ్చల్ పారిశ్రామిక వాడ, పట్టణ ప్రాంతం పొగతో నిండిపోయింది. ఈ విషయం తెలిసినా అధికారులు, పాలకవర్గ సభ్యులు కనీసం అటు వైపు కన్నెత్తి కూడ చూడపోవడంతో స్థానికులు, పరిశ్రమలలోని కార్మికులు బకెట్ల సహాయంతో నీళ్లు పోసి మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా అదుపులోకి రాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఫైరింజన్‌లను పిలిపించి మంటలను ఆర్పారు. మంటలు ఎలా అంటుకున్నాయనేది తెలియరాలేదు.

# సిబ్బంది వివరాలు పూర్తిస్థాయిలో అందించాలి : జిల్లా కలెక్టర్ శశాంక


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 2 ప్రభాతవార్త :** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించుటకు వివిధ శాఖల సిబ్బందికి సంబంధించి వివరాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని జిల్లా కలెక్టర్ శశాంక ఆర్డీవోలు,జిల్లా అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించుటకు ఆయా శాఖల ద్వారా అందించే సిబ్బంది వివరాలు పూర్తిస్థాయిలో అందించాలని సూచించారు. సిబ్బందికి సంబందించిన ఇంటి చిరునామాలు, ఎపిక్ కార్డుల వివరాలు తప్పనిసరిగా అందించాలని, ఇంకా వివరాలు అందించని శాఖల వారు వెంటనే జిల్లా పరిశ్రమల శాఖ వారికి అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఆర్డీవోలు సూరజ్ కుమార్, రవి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి గీతారెడ్డి, డిసిపిఓ దాత్రిదేవి,ఎల్.డి.ఎమ్ కుసుమ,జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, ఎన్నికల విభాగం అధికాకి సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో తీరనున్న సిబ్బంది కొరత

**కొడంగల్,మార్చి 2ప్రభాతవార్త** కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గతకొంత కాలంగా వేదిస్తున్న సిబ్బంది కొరత ఎట్టకేలకకు తీరనుంది.ఇటీవల తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన స్టాఫ్ నర్సుల నియామకంతో కొడంగల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు సిబ్బంది కొరత తీరనుంది.ఆసుపత్రికి కొత్తగా 14 మంది స్టాఫ్ నర్సులను ప్రభుత్వం నియమించిందని మెడికల్ సూపరిండెంట్ చంద్రప్రియ,జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌లు తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను అవకాశం ఉందన్నారు.అత వ్యవసర సమయాల్లో ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయాల్సిన సమస్య ఇకపై ఉండదన్నారు.

# విచ్చలవిడిగా చెట్ల నరికివేత

## యథేచ్ఛగా సరిహద్దులు దాటుతున్న కలప రవాణ

**కొడంగల్,మార్చి2 ప్రభాతవార్త** పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పచ్చదనంతో పాటు పరిశుభ్రతను కూడ పాటించాలి అంటు హరిత హరతం పేరుతో గ్రామగ్రామన మొక్కలు నాటేందుకు ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలి.రాష్ట్రం స్వచ్ఛ రాష్ట్రంగా మారడానికి ప్రతి ఒక్కరు పాటు పడాలంటు ఓవైపు ప్రజాప్రతినిధులు మరోవైపు అధికారులు నిత్యం సమావేశాల్లో ప్రజలకు ఉకదంపుడు ఉపన్యాసాలతో చెప్పే ఆణిముత్యాలాంటి మాటలు.కానీ వారి మాటలు నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయి.మొక్కలు నాటే సంగతి అటుంచితే..ఉన్న చెట్లనే కొందరు అక్రమార్కులు ఆదాయమే పరమావధిగా భావించి ప్రభుత్వ,అటవీశాఖ భూములు అనే తేడా లేకుండా పచ్చని చెట్లను విచ్చలవిడిగా నరికి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసి భారీగా సోమ్ము చేసుకుంటున్నారు.పచ్చని చెట్లను కాపాడాల్సిన అటవీశాఖలోని కొంతమంది కిందిస్థాయి ఉద్యోగులు అక్రమార్కులకు సహకారం ఇవ్వడంతో అక్రమ కలప వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు నోరుమెదపని కారణంగా అక్రమార్కులు నియోజకవర్గ సరిహద్దు నుంచి లారీలపై వివిధ రకాల కలపను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.నియోజకవర్గంలోని కొడంగల్,దౌల్తాబాద్ తదితర ప్రాంతాల నుంచి కలప వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి.ఇక అటవీ ప్రాంతాల్లో సైతం కలపను వ్యాపారులు తరలిస్తున్నా అటవీశాఖ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు.ప్రభుత్వ నిభంధనల ప్రకారం రైతుల పొలాల్లో తప్ప వేప,జవ్వి,నేరేడు,చింత,టేకు,మంచిగంధం తదితర చెట్లు నరకాలన్నా రైతులు ప్రభుత్వ అధికారుల నుంచి అనుమతి తీసుకొని చెట్లను నరకాల్సి ఉంటుంది. అయితే ఇంతవరకు ఒక్కరు కుడా మండలాల రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకున్న దాఖలాలు లేవు.ప్రభుత్వం నీరు,చెట్లు,స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా లక్షలాది మొక్కలు నాటుతున్నారు.వాటి సంరక్షణకు సరైన తీసుకోకుంటే ఎన్ని మొక్కలు నాటినా ఏమాత్రం ప్రయోజనం ఉండదు.నియోజకవర్గం నుంచి లారీలకు లారీల కలప అక్రమంగా తరలుతున్నా నెలకు వేలాది రూపాయల వేతనాలు తీసుకుంటున్న అటవీశాఖ అటవీశాఖ అధికారులు ఎవ్వరైనా సమాచారం ఇస్తే పట్టుకోవడం తప్పిస్తే తప్ప గట్టి నిఘాతో అక్రమ కలప రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోతుండడం పలు అనుమానాలకు తావిస్తుంది.



# నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

## చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి


నాగారం మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,మార్చి2,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క అంచనా బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంకు గాను 38 కోట్ల 91 లక్షలతో అమోదించడం జరిగిందన్నారు.ఇందులో వేతనాలకు 5.75 కోట్లు,పారిశుద్ధ్య నిర్వహణ వ్యయం 3.10 కోట్లు,పరిపాలన వ్యయం 1.33 కోట్లు, కరెంటు బిల్లు 1.50 కోట్లు,హరితహరం బడ్జెట్ 2.70 కోట్లు,వాటర్ సప్లై ఇంజనీరింగ్ నిర్వహణ వ్యయం 2.94 కోట్లు,పట్టణ ప్రణాళిక వ్యయం 7 లక్షలు,బలహీన వర్గాల ప్రాంతాల అభివృద్ధికి 3.21 కోట్లు, ప్రజా సౌకర్యాల కల్పన బడ్జెట్ 1.69 కోట్లు,వార్డు వారి వ్యయం (అభివృద్ధి పనులకు) 9.97 కోట్లు స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ గ్రాంట్స్ వ్యయం 3.05 కోట్లు,డిపాజిట్,రుణాలు 3.6 కోట్లతో అభివృద్ధి పనులకు తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్లు బుదవారం తిరువెంగళ లక్ష్మీ, అన్నంరాజు లావణ్య,కౌకుట్ల అనంతరెడ్డి,గూడూరు సబిత అంజనేయులు గౌడ్,కౌకుట్ల మమత క్రిష్ణారెడ్డి,కొమురెల్లి అనిత సుదాకర్,కొట్టె దివ్య దయాకర్,ర్యాల ప్రియాంక,రేణుక మోకు జగన్‌మోహన్‌రెడ్డి,బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి,పంగ హరిబాబు,సుర్వి శ్రీనివాస్ గౌడ్,అన్నంరాజు సుమిత్ర సురేష్,కో ఆప్షన్ సభ్యులు ఆదం షఫిక్,ఎండి రఫియా,తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

## ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు
### తహశీల్దార్ విజయ్‌కుమార్

**కొడంగల్,మార్చి 2(ప్రభాతవార్త)** ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు.శనివారం స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ ధరఖాస్తులు, సమస్యలపై రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు,సలహాలు చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు కొడంగల్ మండల పరిధిలో మొత్తం 519 ధరణి పెండింగ్ ధరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ధరణీ సమస్యల పరిష్కారానికి ఈనెల 9 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికే మూడు టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు.సిబ్బంది క్షేత్రస్ధాయిలో దర్యాప్తు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్ఎస్ఆర్ వేరియేషన్ ఉంటే రికార్డు పరీక్షలతో పాటు క్షేత్రస్ధాయిలో పరిశీలిన చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్,రెవెన్యూ సిబ్బంది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం
### -ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు గుల్షన్


ఎంఐఎం పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పార్టీ అధ్యక్షులు

**కొడంగల్,మార్చి2 ప్రభాతవార్త** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలతో ప్రజల పక్షాన నిలుస్తున్న ఎంఐఎం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు,నాయకులు సమిష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్బీ.గుల్షన్ పిలుపునిచ్చారు.ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొడంగల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్దాని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన పార్టీ జెండాను అవిష్కరించారు.అనంతరం అక్కడే కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలతో ప్రజలకు మద్దతుగా ఎంఐఎం పార్టీ నిలుస్తున్నదని పేర్కొ న్నారు. రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండీ.ముర్తుజా హుస్సేన్,షేక్‌అబీద్,సయ్యద్ ముస్తాఫా,ఎండీ.అజర్,షేక్ రుమాన్,,ఎండీ.సక్తాజ్ హుస్సేన్,షేక్ అహ్మద్,ఎండీ.అమీర్ హుస్సేన్,ఎండీ.షాబాజ్,ఎండీ. జఫర్‌ఖాన్,ఎండీ. సలీం,ఎండీ.రహుఫ్,రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


పల్స్ పోలియో కార్యక్రమాన్ని వివరిస్తున్న అధికారి

**కొడంగల్,మార్చి1(ప్రభాతవార్త)** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమ్యూనిటి హెల్త్ అఫీసర్ మహేందర్ రాజ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు అప్పడే పుట్టిన చిన్నారి నుంచి 5 ఏళ్ళలోపు పిల్లలందరికి ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో విధిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు.అంగడిరైచూర్ పిహెచ్‌సీ పరిధిలో మొత్తం 5904 మంది చిన్నారులను గుర్తించామన్నారు.35 కేంద్రాల ద్వారా పోలియో చుక్కల పంపిణీ చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.పోలియో కేంద్రాల్లో 78 మంది సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

## వన్ టౌన్ సీగా లక్ష్మీ బాబు

**సిద్దిపేట రూరల్, మార్చి 2, ప్రభాతవార్త:**
సిద్దిపేట వన్‌టౌన్ సీఐగా శనివారం టి.లక్ష్మీబాబు పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం సీపీ కార్యాలయంలో సీపీ డా॥అనురాధను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. అలాగే సీపీఎస్ ఏసీపీగా జగదీష్‌చందర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం అయన సీపీ డా॥అనురాధను మార్యదపూ ర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు.ఈ సందర్భంగా సీపీ డా॥అనురాధ మాట్లాడుతూ శాంతిభద్రలకు పెద్దపీట వేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల కు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎల్లావేళాల అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. మత్తుపదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనా న్నరు. ఇసుక, పిడిఎస్ రైస్ రవాణా జరగకుండా టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ సిబ్బంది అనునిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన వన్‌టౌన్ సీఐ టి.లక్ష్మీబాబు, సీసీఎస్ సీపీగా బాధ్యతలు చేపట్టిన ఎం.జగదీష్‌చందర్‌ను అమె అభినందించారు.

## తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా కమిటీ ఎన్నిక

**వెల్దుర్తి, మార్చి2 ప్రభాతవార్త:**
తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్ ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకల శ్రీహరిరావు ఆదేశాల మేరకు తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా పత్రాల యాదాగౌడ్, గౌరవ అధ్యక్షులుగా అక్కమోళ్ల మైస య్య యాదవ్, కోశాధికారిగా అంకంగారి వెంకేటశంలను ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రైతుల ప్రధాన సమస్యలను శాశ్వతం గా పరిష్కరిస్తామని హామీ ఇవ్వాలన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగడానికి పలు డిమాండ్‌లను మెనిఫెస్టోలో పెట్టాలని వారు కోరారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, రైతులను ప్రభు త్వం ఆదుకొని వారు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. రైతులు ఆరు గాలం కష్టించి పండించిన పంటలకు మంచి ధర నిర్ణయించాలని, అలాగే పంట లకు భీమా పథకాలను అమలు చేసి ఏ దశలో పంట నష్టం జరిగినా 30 రోజు ల్లోపు సంబంధిత రైతులకు నష్టం అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, కూలీలలతో అవసరం ఉన్న అన్ని వ్యవసాయ పనులకు రైతు 50 శాతం, ప్రభుత్వం 50 శాతం చెల్లించాలన్నారు.

# మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి టికెట్ ఈటల రాజేందర్‌కు ఖరారు

## బిజెపి అధిష్టానం తొలి జాబితాలో వెల్లడి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 2, ప్రభాతవార్త**
రాష్ట్ర మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గసభ్యులు ఈటల రాజేందర్‌కు బిజెపి అధిష్టానం మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి టికెట్‌ను ఖరారు చేసింది. తెలంగాణ వ్యాప్తంగ తొలి జాబితాలో 9మందికి బిజెపి ఎంపిగా పోటీకి టికెట్లు ఖరారు చేసింది. మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి టికెట్ ఈటల రాజేందర్‌కు బిజెపి జాతీయ అధిష్టానం ఖరారు చేయటంతో బిజెపి శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. మేడ్చల్ నియోజకవర్గంలో నివాసం ఉంటున్న ఈటల రాజేందర్‌కు మల్కాజ్‌గిరి ఎంపికి పోటీకి బిజెపి టికెట్ దక్కటంతో బిజెపి నాయకులు అందరిలో చర్చనీయాంశంగ మారింది. బిజెపి జాతీయ నాయకులు మురళీధర్‌రావుతో పాటు మరి కొందరు నాయకులు కూడ మల్కాజ్‌గిరి బిజెపి టికెట్ కోసం విఫల ప్రయత్నం చేసినప్పటికీ తీరా బిజెపి తొలి జాబితాలో మల్కాజ్‌గిరి నుంచి బిజెపి టికెట్ మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు ఖరారు చేయటం జరిగింది. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంకు బిజెపి నుంచి ఈటల రాజేందర్ పేరును ఖరారు చేయటంతో పోటీ రసవత్తరంగానే ఉంటుందని చెప్పవచ్చు. అయితే మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, కంటోన్మెంట్, ఎల్‌బినగర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఆయా నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు గెలుపొందటం జరిగింది. అయితే మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల్లో మాత్రం కేంద్ర బిజెపి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలన, అయోధ్య రామమందిర నిర్మాణం వంటి వాటితో బిజెపిని ఆదరించవచ్చని, మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి సీటును కైవసం చేసుకుంటుందని బిజెపి శ్రేణులు భావిస్తున్నాయి.


మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గసభ్యులు ఈటల రాజేందర్


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ధరణి కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వాహణకు అధికారులకు అవగాహన కల్పిస్తు మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,డిఆర్ఓ హరిప్రియ

## ధరణిలో సమస్యల పరిష్కారానికి ఈ నెల 9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 2, ప్రభాతవార్త**
ధరణి ఫోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను పరిష్కరించేందుకు ఈ నెల 9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో స్పెషల్ డ్రైవ్‌పై అవగాహనకు సమావేశంను కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భం కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను ఎలా పరిష్కరించాలి అనే విషయంపై ఆర్డీఓలకు, తహసీల్దార్లకు, ధరణి ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. గడువులోపల పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. ధరణి పోర్టల్‌లో ఉన్న మాడ్యూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రతి ఒక్క మాడ్యూల్ గురించి వివరంగ తెలియజేశామన్నారు. ప్రతి ధరఖాస్తును క్షుణ్ణంగ పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్స్‌పెక్షన్ చేసి ఆన్‌లైన్‌లోనే కాకుండ ఫైల్స్ రూపంలోనూ నిర్వహించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు.రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేధికలతో పూర్తి స్థాయిలో కలెక్టరేట్‌కు సమర్పించాలని సూచించారు. చాలా జాగరూకతతో పాటు వేగవంతంగ ఈ స్పెషల్ డ్రైవ్‌ను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావుకు నివాళులు


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటంకు జ్యోతి ప్రజల్వన చేసి నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 2, ప్రభాతవార్త**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి జ్యోతి ప్రజల్వన చేసి నివాళులు అర్పించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగ నిర్వహించింది. దీనిలో భాగంగ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో శ్రీపాదరావు చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాల వేసి జ్యోతిప్రజల్వన చేసి ఘనంగ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ జిల్లా యువజన,క్రీడలశాఖ వారు నిర్వహించిన సైక్లింగ్ పోటీలలో విజేతలకు అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ దిలీప్‌కుమార్, డిఆర్‌డిఓ సాంబశివరావు, జిల్లా యూత్,క్రీడల అధికారి బలరామరావు,పాల్గొన్నారు.

## నిమిషం నిబంధన ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు పెట్టరు?
### -ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ప్రభాకర్

**కొల్చారం, మార్చి2 ప్రభాతవార్త:**
నిమిషం నిబంధన ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు పెట్టరని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ ప్రశ్నించా రు. శనివారం మండల కేంద్రమైన కొల్చారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభు త్వం నిమిషం నిబంధన తొలగించాలని, ఎందుకంటే బస్సు సౌకర్యాలేని గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఆలస్యం అవుతుందన్నారు. అన్ని పరీక్షలకు పది నిమిషాల సమయం పొడగించాలన్నారు. గత నాలుగు రోజుల క్రితం ఓ విద్యార్థి పరీక్ష రాయలేదు.. లేటు అయిందని మనస్థాపానికి గురై ఆత్మ హత్య చేసుకున్నాడన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు బాధ కలిగించవద్దని కోరుతున్నామన్నారు. అదే ప్రభుత్వ ఉద్యోగులకు ఒక నిమిషం నిబంధన ఎక్కడ కనిపించదని, వారు గంట లేటు అయిన ఒక్కరూ నోరు విప్పరని, లేటుగా వచ్చిన ఉద్యోగులపైన వేటు వేయాలన్నారు. విద్యార్థులకు పది నిమిషాలు లేటు అయిన అనుమతి ఇవ్వగలరని కోరారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**గజ్వేల్, మార్చి 2 (ప్రభాతవార్త):**
పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పేర్కొన్నారు. ఈనెల 3వ తేదీ ఆదివారం దేశ వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఐదు సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పల్స్ పోలియో కేంద్రాల వద్ద ఆర్‌పిలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఘట్‌కేసర్‌లో ఎంఎంటీఎస్ రైల్వేట్రాక్ తుది మెరుగుల పనులను పరిశీలిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి నాయకులు

## ఎంఎంటీఎస్ ప్రారంభానికి సిద్ధం..పనుల పరిశీలన

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఎంఎంటీఎస్ రైలు సేవలు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తుండటంతో శనివారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు బిజెపి నాయకులు పనులను పరిశీలించారు. లింగంపల్లి-ఘట్‌కేసర్ ఎంఎంటీఎస్ రైలు సేవలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనుండటంతో ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లో అధికారులు ట్రాక్, ప్లాట్‌ఫారంకు రంగులు వేసి తుది మెరుగులు దిద్దుతున్నారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి స్టేషన్ మాస్టర్ సుదర్శన్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శంకర్‌నాయక్‌తో కలిసి పనులను పరిశీలించి ఏర్పాట్లపై చర్చించారు. గతంలో ఎంఎ ంటీఎస్ సేవలు ఘట్‌కేసర్ వరకు లేకపోవడంతో కేంద్రరైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్‌లను కలిసి వినతిపత్రం అందజేయగా స్పందించి ఎంఎంటీఎస్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్ పర్యటనకు విచ్చేస్తున్నందున బిజెపి కార్యకర్తలు, యువత తరలివెళ్లి పెద్దఎత్తున స్వాగతం పలకాలని ఎంపిపి కోరారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, ప్రధానకార్యదర్శి గుండ్ల రామతీర్థ, ఒబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బసవ రాజుగౌడ్, మేడ్చల్ రూరల్ జిల్లా యువమోర్చ అధ్యక్షులు పవన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాయ నరేశ్, నాయకులు శంకర్, శివరాజ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ స్థల వివాదంతో చైర్‌పర్సన్‌ను తొలగించాలి
### -కౌన్సిలర్ రమాదేవి డిమాండ్

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:** పట్టణ నర్సరీ స్థలాన్ని మరో వ్యక్తికి అప్పగించేందుకు ప్రయత్నించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌ను పదవి నుంచి తొలగించాలని మున్సిపల్ 2వవార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రైమ్‌లాండ్ హుడా వెంచర్ సర్వేనంబర్ 127/బీ లోని 1-39 ఎకరాల డెలిటెడ్ (సీలింగ్) భూమిలో నర్సరీ నిర్వహిస్తుండగా ఈస్థలాన్ని 2019లో మాధవరెడ్డి కొనుగోలు చేశాడని నర్సరీని ఖాళీ చేయాలని చెప్పడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ అతనితో కోటిన్నరకు ఒప్పందం కుదుర్చుకొని జేసీబీ, ట్రాక్టర్, సిబ్బందిని వినియోగించి నర్సరీలో మొక్కలు, ప్రవేశద్వారాన్ని మరో పార్కుకు తరలించేలా సహకరించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. నర్సరీని ఖాళీ చేయించేందుకు మాధవరెడ్డితో చైర్‌పర్సన్ ఆమె భర్త డబ్బుల చెల్లింపు కోసం మాట్లాడిన ఆడియో సంభాషణ బహిర్గతం అయిందని డబ్బుల కోసం కక్కుర్తి పడి ప్రభుత్వ స్థలాన్ని ఇతరులకు అమ్ముకోవడానికి యత్నించిన చైర్‌పర్సన్ అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని వెంటనే ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మున్సిపల్ పన్నుల వసూలుకు సంబంధించి రూ.3.13 కోట్లు గోల్‌మాల్ వ్యవహారంలో ఆమె హస్తం ఉందని అనుమానం కల్గుతుందని అధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపి చైర్‌పర్సన్‌ను పదవి నుంచి తొలగించాలని కౌన్సిలర రమాదేవి డిమాండ్ చేశారు.

## డిబిఎఫ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**తొగుట, మార్చి 2, ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సావిత్రిబాయి పూలే వర్ధం తిని పురస్కరించుకొని డిబిఎఫ్ అధ్వర్యంలో మండల పరిధిలోని వె ంకట్రావ్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని-భవిష్యత్తును చక్కదిద్దుకోవా లని వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దళితబహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బా ్యగరి వేణు విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం అమలై 74 యేండ్ల సందర భ్ంగా అంత ర్జాతీయ మహిళా దినోత్సవం, సావిత్రిబాయిపూలే వర్థంతిని పుర స్కరించుకొని డిబిఎఫ్ అధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వ హించినట్లు తెలిపారు.రాజ్యాంగంలోని 22 విభాగాలు, 395 ఆర్టికల్స్‌ను తెలుసుకొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.

## కుల గణనతో బీసీలకు న్యాయం

**చేర్యాల,మార్చి 2,ప్రభాతవార్త**
అసెంబ్లీలో బీసిల కుల గణన కోసం తీర్మానం చేయడం ఎంతో సంతోషమని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బీసీల కుల గణన తీర్మానం వల్ల బీసీలకు న్యాయం జరుగుతుందని బీసి సంక్షేమ సమితి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జీ అంబటి అంజయ్యగౌడ్ అన్నారు. శనివారం విలేకరుల తో అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి న వెంటనే అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని తెలిపా రు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి, ఉపముఖ్యమం త్రి బట్టి విక్రమార్క,బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో చేర్యాల పట్టణ బీసి సంక్షేమ సమితి అధ్యక్షుడు తౌట అల్లం రమేష్, అంబటి చిన్న శ్రీను, దూస శివులు, పెండం శేఖర్, బండి రాజు, అంబాల రా ములు, రాచమల్ల విష్ణు, అరగొండ బిక్షపతి, తుమ్మలపల్లి శ్రీను, సంతోష్, కోయినేని వినయ్, బియ్య బాలరాజు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**అమీన్‌పూర్, మార్చి2 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి అమీన్‌పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీరంగుట్ట శివాలయం కమాన్ దగ్గర పట్టణ కాంగ్రెస్ శ్రేణులు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మున్నా, కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల రమేష్ యాదవ్, భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, చేనేత విభాగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నేత, పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, కుమ్మరి మహే ష్, సీనియర్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మీకాంతరావు, గొల్ల మల్లేష్ యాదవ్, సురేష్ నాయక్, చుక్కారెడ్డి, బిల్లి శ్రీను, వెంక ట్, మురళి, ఎల్వర్తి మల్లేష్ యాదవ్, మస్తాన్ నాయుడు, అప్పారావవు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


రజకుల భూమిలో ఉన్న కడీలను తొలగించిన రియల్టర్ అవినాష్

## రజకుల భూములను కబ్జా చేస్తున్న రియల్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**కీసర,మార్చి2,ప్రభాతవార్త:** రజకుల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రియల్టర్ అవినాష్‌పై చర్యలు తీసుకోవాలని కీసర గ్రామానికి చెందిన రజకులు తంగళ్లపల్లి భవానీ శంకర్,జూపల్లి రవి,జూపల్లి శ్రీకాంత్,జూపల్లి సురేందర్‌లు శనివారం కీసర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే కీసర దాయర రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 212లో ఉన్న చాకలి లక్ష్మయ్య కుంటను పక్కన ఉన్న రియల్టర్ అవినాష్ కబ్జా చేయాలని చూస్తున్నాడని,కుంటను మట్టితో కూడిపేసి మాదేనని బెకాయిస్తూ అన్యాయంగా అక్రమంగా కబ్జా చేయాలని కుట్ర పన్ని స్దానికులను,రజకులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని రజకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన హెచ్ఎండిఏ అధికారులు సర్వే చేసి కుంటను ఎఫ్‌టిఎల్‌ను వదిలేసి వెంచర్‌ను చేసుకోవాలని ఆదేశించడంతో సదరు రియల్టర్ తనకు నష్టం జరిగిందని భావించి నేడు పక్కన ఉన్న 214 సర్వే నంబర్‌లో ఉన్న రజకుల భూమిని కబ్జా చేయాలని చూస్తున్నాడని రజకులు ఆవేదన వ్యక్తం చేశారు.తనకు సంబందం లేని 214 సర్వే నంబర్‌లో ఉన్న భూమిలోని సరిహద్దులు,హద్దులు తొలగిస్తున్నారని రియల్టర్ అవినాష్ అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి జేసీబీ సహయంతో సరిహద్దులు చెరిపేసి హద్దులు,కడీలను తొలగించి తమ భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని రజకులు ఆరోపించారు.పైగా అడ్డొస్తే దాడులు చేస్తాం,చంపుతామని బెదిరిస్తున్నారని వాపోయారు.రజకులు భూమిని కబ్జా చేయడానికి పాల్పడుతున్న అవినాష్ అతని అనుచరులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని రజకులు కోరారు.

## గృహజ్యోతి కింద విద్యుత్ జీరో బిల్లులతో మహిళల, నాయకుల హర్షం


మజీద్‌పూర్‌లో గృహజ్యోతి కింద విద్యుత్ జీరో బిల్లుల రాకతో నాయకులు,మహిళలు హర్షం వ్యక్తం చేసిన దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 2, ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగ గృహజ్యోతి కింద విద్యుత్ 200యూనిట్లలో లోపు వారికి జీరో బిల్లులు రావటం పట్ల మజీద్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు,పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లో విద్యుత్ సిబ్బంది ఇంటింటా విద్యుత్ మీటర్ల బిల్లులు కొట్టటంతో 200యూనిట్స్‌లోపు వచ్చిన వారికి జీరో బిల్లులు రావటంతో మజీద్‌పూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తుంకి మల్లేశ్, తుంకి బిక్షపతి, ఎ.భాస్కర్‌గౌడ్, మాజీ సర్పంచు ఎలమల్లేశ్, పలువురు మహిళలు సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విధంగ గృహజ్యోతిని అమలు చేశారని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలను దశలవారీగ అమలు చేస్తున్నందుకు వారు హర్షం వ్యక్తం చేశారు.

**తూంకుంట మున్సిపాల్టీలోనూ హర్షం..**
తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో విద్యుత్ బిల్లులు జీరో బిల్లులు రావటంతో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డికి దన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ముందుగా రెండు మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10లక్షల రూపాయలకు పెంపు, ఆ తరువాత ఈ రెండు విద్యుత్ గృహజ్యోతి, గ్యాస్ 500రూపాయలకు సిలిండర్ అమలు చేయటం అభినందనీయమని బి.జైపాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు, పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## రక్తదానం చేసిన తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు,యువకులు

### ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు నివాళులు

**శామీర్‌పేట, మార్చి 2, ప్రభాతవార్త**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీపాదరావు 87వ జయంతి సందర్భంగ గాంధీభవన్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో తూంకుంట మున్సిపాల్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ నుంచి కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్‌కు వెళ్లి శ్రీపాదరావు జయంతి సందర్భంగ నివాళులు అర్పించి ఆ తరువాత రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వి.శశాంత్, తూంకుంట మున్సిపల్ యూత్ అధ్యక్షులు టి.జగదీశ్వర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు, యువకులు రక్తదానం చేసిన దృశ్యం


మహేందర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేయాదయ్య

## మహేందర్‌రెడ్డి ఉద్యమ స్ఫూర్తిని మరువలేము ఎమ్మెల్యే కాలే యాదయ్య

**నవాబుపేట, మార్చి 2 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుడు మహేందర్‌రెడ్డి ఉద్యమించిన ఉద్యమ స్ఫూర్తిని మరవలేమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మహేందర్‌రెడ్డి స్వాగ్రామం తిమ్మారెడ్డిపల్లి గేటు వద్ద ఏర్పాటుచేసిన విగ్రహానికి రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద పటేల్‌లో కలిసి శనివారం పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహేందర్‌రెడ్డి చిన్న వయసులో ఉద్యమ స్ఫూర్తితో యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన సేవలు మలువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ కౌన్సిలర్ సుధామ్స్ కిరణ్ పటేల్ మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి నాయకులు కరణం కిషోర్ సురేష్‌గౌడ్ కేద ర్రనాథ్ ప్రభాకర్ శాంతకుమార్ రఘుపతిరెడ్డి ధర్మయ్య సత్తిరెడ్డి లక్ష్మణ్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం


స్వయంపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**తలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త**

పిఎస్ చుక్కాపూర్ మండల ప్రజాపరిషత్ తలకొండపల్లిలో శనివారం పిఎస్ చుక్కాపూర్ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠశాల విధులు నిర్వహించారు. ఇందులో భాగంగా కలెక్టర్‌గా ఎస్కే ఆస్మాఫాతీమా డిఈవోగా జె మౌనిక ఎంఈవోగా ఎండి ఖలీల్‌పాష ప్రధానోపాధ్యాయులుగా కే ప్రహర్ష్ కె. లక్ష్మీజగదీశ్వరీలు ఉపాధ్యాయులుగా మరికొంత మంది విద్యార్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ప్రసన్నలక్ష్మీ, సిహెచ్ శ్రీదేవి ఎం వెంకట్‌పవార్ పి సరేష్ ఆర్ మాల్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు డిజిటల్ మైక్ సెట్‌ను అప్సర్ షహనాజ్‌సుల్తానా ఎస్ ఎ జడ్పీహెచ్ఎస్ చుక్కాపూర్ కు బహూకరించారు.

## అదుపుతప్పి కారు బోల్తా


అదుపు తప్పిబోల్తాపడిన కారు

**ధారూర్, మార్చి 2 ప్రభాతవార్త** మండల పరిధిలోని ఒంటి మామిడి చెట్టు మూలమలుపున అదుపుతప్పిన కారు బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం హైదరాబాద్ నుంచి తాండూర్ వైపు వెళ్తుండగా మూలమలుపులో అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఈఘటనలో ఒకరి స్వల్పగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. దీనిపై ఎస్సై వేణుగోపాల్ గౌడ్‌ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన


ఆల్‌ఫామ్‌పై అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన అధికారి అర్చన

**ధారూర్, మార్చి 2 ప్రభాతవార్త** మండలపరిధిలోని మోమిన్‌కలాన్ రైతువేదికలో ఆయిల్‌ఫామ్ పంట సాగుపై ఉద్యానవన అధికారి అర్చన రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్‌పంటలపై కల్పిస్తున్న సబ్సిడీ పంటయొక్క నిర్వహణపై రైతులకు పలు సూచనలతోపాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మల్లేశం హెచ్ఇవో నరసింహారెడ్డి అంతారం మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న మోయిజ్‌ఖురేషి

**ధారూర్, మార్చి 2 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శనివారం ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంఐఎం పార్టీ శ్రేణులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మోయిజ్‌ఖురేషి మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎంఐఎం పార్టీ పనిచేస్తుందని తెలిపారు. 66 ఏళ్లలో పార్టీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని జాతీయస్థాయిలో గుర్తింపు సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో జీమీల్ ఖురేషి సాబీల్ ఖురేషి ముస్తఫా నబి దావూద్ ఇస్మాయిల్ ఫరీద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.


పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు

## నందివనపర్తిలో సత్యసాయి పశువైద్య శిబిరం

**యాచారం మార్చి2,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో సత్యసాయి సన్నిధి సేవ సంస్థ వారి సౌజన్యంతో మండల పశువైద్యాధికారి రేఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం శనివారం నిర్వహించారు.750 పశువలకు చికిత్సలు మందలు వేశారు.33 నటల మందులు అందజేశారు.145 గర్భిదార సంబంధించిన పరీక్షలు చేశారు.20 కేజీల మినరల్ మిక్సలను అందజేశారు.గొర్రెలు,మేకలకు తొమ్మిది లీటర్ల పెరుగు మందు పంపిణీ చేశారు. డాక్టర్ పున్నయ్య,ప్రణంస్,సేవాదాళ్ సభ్యులు,గ్రామస్థులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నరసింహకు సన్మానం


ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నరసింహాను సన్మానిస్తున్న దృశ్యం

**యాచారం మార్చి2,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని ధర్మన్నగూడ గ్రామ నివాసి తేరిటి నర్సింహా అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించి తెలుగు టీచర్ ఉద్యోగం సాధించిన సందర్భంగా శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు.ప్రభుత్వ ఉద్యోగాన్ని నమ్ముకుని ఆయన శ్రమకు ఫలితంగా నేడు ఉద్యోగం సాధించడం వారి కుటుంబంలో బంధుమిత్రులు ఎంతో మంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తోటి మిత్రులు వివిధ పార్టీల నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, మాజీ వైస్ ఎంపిపి శ్రీమన్నారాయణ ఉప సర్పంచ్ పాండు చారి,సత్తయ్య, గోపాల కృష్ణ,పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పర్వతారోహకుడు


సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బలరాం

**బొంరాస్‌పేట్,మార్చి2,ప్రభాతవార్త ః** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు కొడంగల్ నియోజకవర్గంకు చెందిన ప్రపంచ పర్వతారోహకుడు గిన్నిస్ బుక్‌రికార్డు హోల్డర్ రాథోడ్ బలరాం శుక్రవారం సీఎంను కలవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేది 2024న సౌత్ అమెరికా,అర్జెంటీనాలోని దక్షిణ ఖండం అతి ఎత్తైన మౌంట్ అకాన్కాగువ పర్వతంపై భారతదేశ జాతీయ జెండాను ఎగురవేయడం జరిగిందన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో అయన ఫోటోను కూడా అక్కడ ప్రదర్శించారు.బలరాం ఇంతకుముందు అధిరోహించిన పర్వత శిఖరాలను గురించి సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు.బలరాంకు పర్వతాలనుఅధిరోహించే సమయంలో అవసరమైన ఆర్థికసహాయం అందించడంతోపాటు అండగాఉంటానని సీఎం అయనకు హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు.

## గో బ్యాక్ ఫార్మా విలేజ్ అంటూ రైతుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

**బొంరాస్‌పేట్,మార్చి2,ప్రభాతవార్త ః** దుద్యాల్ మండల పరిధిలోని పోలేపల్లి, హకీంపేట్,లగచర్ల గ్రామాలలో ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయవద్దంటూ శనివారం రైతులు గో బ్యాక్ ఫార్మా విలేజ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. దుద్యాల్ మండల కేంద్రంలోని చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి మా భూములు మాకే కావాలంటూ ఫార్మా విలేజ్ ప్రతి పాదనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం దుద్యాల్ మండల తహసీల్దార్ దానయ్యకు రైతులు,మూడు గ్రామాలప్రజలు వినతిపత్రం అందించారు.

## ఘనంగా పోలేపల్లి రేణుక ఎల్లమ్మ రథోత్సవం


అమ్మవారిని దర్శించుకున్న నాయకులు

**బొంరాస్‌పేట్,మార్చి2,ప్రభాతవార్త ః** దుద్యాల్ మండలం పోలేపల్లి రేణుకఎల్లమ్మ బ్రహ్మోత్సవాలలో శనివారం బొంరాస్‌పేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ రేణుకెల్లమ్మ అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధానఘటం రథోత్సవం కార్యక్రమంను సాయంత్రం సమయంలో ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు.పూలతో ప్రత్యేకంగా ముస్తాబుచేసిన రథంపై అమ్మవారి విగ్రహన్ని ఉంచి దేవాలయం చుట్టూ జాతరమైదానంలో ఐదుసార్లు ప్రదక్షిణలు చేశారు.ఈ కార్యక్రమంను చూసేందుకు బొంరాస్‌పేట్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు అంజిల్‌రెడ్డి,రాజేష్‌రెడ్డి, కిష్టప్ప,మల్లేషం ఉన్నారు. దుద్యాల్ మండలాల ప్రజలతోపాటు ఇతర జిల్లాలు,రాష్ట్రలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శనం చేసుకొని వారు తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## హత్యాయత్నం కేసులో నిదితుడు అరెస్టు

**కందుకూరు, మార్చి 2, ప్రభాతవార్త:** హత్యాయత్నం కేసులో ఒక వ్యక్తి ని అరెస్టు చేయగా మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు కందుకూరు సిఐ మక్బూల్ జానీ తెలిపారు. సంఘటన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఈ విదంగా ఉన్నాయి, మండల పరిదిలోని కొత్తూరు గ్రామ పరిదిలోని మల్లేష్ యాదవ్ వ్యవసాయ క్షేత్రంలో గత కొంత కాలంగా కొత్తూరు గ్రామానికి చెందిన ఏదెడ్ల భాస్కర్‌రెడ్డి పనిచేస్తు ఇక మహిళతో సహజీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో పహ డీష రీఫ్ ప్రాంతానికి చెందిన పాలవ్యాపారం చేసే కికేష్‌యాదవ్ (35) అక్కడకు రావడం భాస్కర్‌రెడ్డి తో సహజీవనం చేస్తున్న మహిళపై మనసు పారేసుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన భాస్కర్‌రెడ్డి అనుమానం వ్యక్తం చేయడంతో ఈ విషయాన్ని పసిగట్టిన వికేష్‌యాదవ్ భాస్కర్‌రెడ్డిని అడ్డు తొలగించుకోవాలనే అలోచనకు వచ్చి తన మిత్రులు జగదీశ్ మరికొందరితో కలిసి ముందస్తు పథకం ప్రకారం శుక్రవారం రాత్రి భాస్కర్‌రెడ్డి ఇంటిపైన దాడికి దిగి హత్యాయత్నం చేయగా తలకు తలకు భలమైన గాయంకాగా వారినుండి తప్పించుకున్న భాస్కర్‌రెడ్డి 100 కు ఫోన్‌చేయడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అతన్ని కాపాడి చికిత్సనిమిత్తం అసుపత్రికి తరలించారు. బాదితుని పిర్యాదుమేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి వికేస్‌యాదవ్ ను అరెస్టు చేశారు. ఈ దాడికి సంబందిచి పరారీలో ఉన్న వారికోసం గాలిస్తున్నట్లు సిఐ మక్బూల్‌జానీ తెలిపారు.

## నిధుల కోసం కాంగ్రెస్ కార్యకర్తల కోట్లాట

**పెద్దేముల్, మార్చి 2, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన నిధుల కోసం కార్యకర్తలు మధ్య మాట మాటపెరిగి గొడవకు దారితీసిన సంఘటన పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లిలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. తట్టెపల్లి గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ. 15 లక్షల నిధులు మంజూరు అయ్యాయి, అట్టి నిధులతో పనులు చేపట్టాలని నాయకులు, కార్యకర్తలుకలిసి సమావేశమాయ్యారు. అభివృద్ధి కోసం మంజూరైన నిధులు తమకు కేటాయించాలంటే తమకు కేటాయించాలని, అట్టి నిధులను తాము తెచ్చామంటే తాము తెచ్చామని ఇరువురి మధ్య మాటమాట పెరిగి ఘర్షణకు దారి తీసాయి. గ్రామస్థులు, నాయకులు అడ్డుకున్న వినకుండా ఒకరినిఒకరు కొట్టుకున్నారు. దాడులలో మండల కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాబెర్‌కు గాయాలయ్యాయి. దీంతో పరస్పరం ఒకరిపై ఒకరుపోలీసులకు పిర్యాదు చేసుకున్నట్లు సమాచారం.

## సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగాల లింగేష్


సీసీ రొడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

**పెద్దేముల్, మార్చి 2, ప్రభాతవార్త:** సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగాల లింగేష్ అన్నారు.పెద్దేముల్ మండలం రెగొండిలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ. 5 లక్షల నిధులతో సీసీ రొడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగాల లింగేష్, కే.రాజ్‌కుమార్, కే.గోపాల్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ప్రధాన లక్ష్యమనిఅన్నారు. కాంగ్రెస్ హయం లోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధిపథంలో పయనిస్తున్నాయని అన్నారు.

## శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు


బండమీదివల్లిలో శివస్వాములు బయలు దేరుతున్న దృశ్యం

**పెద్దేముల్, మార్చి 2, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన శివస్వాములు శనివారం శ్రీశైల క్షేత్రానికి బయలుదేరారు.శ్రీశైలానికి శివస్వాములు బయలు దేరడంతో గ్రామంలో శివనామ స్మరణంతో మారుమోగింది. 41 రోజుల పాటు శివ మాలలు ధరించి భక్తిపారవశ్యంతో శివనామ స్మరణ చేస్తున్న శివస్వాములు శ్రీశైలానికి బయలు దేరడంతో గ్రామస్థులు ఘనంగా ఊరెగించారు. శ్రీశైలానికి శివస్వాముల బయలు దేరడంతో గ్రామంలో పండుగ వాతవరణం నెలకొంది.

## ఎంపీడీఓ అరుణ సేవలు శ్లాఘనీయం: ఎంపిపి


బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓను సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:** ప్రజలకు ఉత్తమ సేవలు అందించే అధికారులకు తప్పకుంగా గుర్తింపు లభిస్తుందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపుహాలులో శనివారం ఎంపీడీఓ వై.అరుణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ ఎంపిడిఓగా 6 సంవత్సరాలు పనిచేసిన అరుణ ఇటీవలే సంగారెడ్డి జిల్లా జిన్నారంకు బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా ఎంపిపితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఆమెను శాలువా, పూలదండలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. రాజకీయాలకతీతంగా ఎంపీడీఓ అరుణ 6 సంవత్సరాల పాటు సేవలు అందించి మండలాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వలిగొండ మండలం నుంచి బదిలీపై ఇటీవలే ఘట్‌కేసర్ ఎంపీడీఓగా వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎల్.గీతారెడ్డిని కూడా ఎంపిపి సన్మానించారు. ఈకార్యక్రమంలో వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఎంపీఓ బి.నందకిషోర్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, గట్టగళ్ల రవి, కొమ్మిడి శోభారాణి, నిరుడి రామారావు, కందుల సరళ, బొడ్డు వినోద నాగార్జున్, కోఆప్షన్ సభ్యులు ఎండి.ఇక్బాల్, మాజీ సర్పంచులు ఒరిగంటి వెంకటేష్‌గౌడ్, నల్లోళ్ల యాదగిరి, కొంతం వెంకట్‌రెడ్డి, వంగూరి శివశంకర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీయో ఆదివారంను విజయవంతం చేయాలి

**బొంరాస్‌పేట్,మార్చి2,ప్రభాతవార్త ః** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని జడ్‌పిఎచ్ఎస్ పాఠశాల నుండి భూలక్ష్మమ్మ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి పోలీయో ఆదివారంపై ఆశవర్కర్ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల వయస్సువరకు ఉన్న చిన్నపిల్లలందరికి పోలీయో చుక్కలు వేయించి ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు.శవర్కర్లు నర్సమ్మ, రాధిక, లక్ష్మి, కల్పన,వ్యయమ టీచర్ శ్రీకాంత్,మహేందర్‌పాల్గొన్నారు.


వైకుంఠధామంలోని అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

## వైకుంఠధామంలో అభివృద్ధి పనుల పరిశీలన

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 2, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలోని వైకుంఠధామంలోని పలు అభివృద్ధి పనులను చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శనివారం పరిశీలించారు. మున్సిపల్ ఏఈ. నరేశ్‌తో కలిసి వైకుంఠధామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దాదాపు 50 లక్షలతో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. వైకుంఠధామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు అతి తొందరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వైకుంఠధామాలన్నింటిని దశల వారిగా అభివృద్ధి చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.

## బిటిరోడ్డు నిర్మాణంలో నాణ్యతను పాటించాలి : ఎమ్మెల్యే


కంకల్,లాల్‌పహాడ్ బిటిరోడ్డు నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి,తదితరులు

**పూడూరు, మార్చి 3, ప్రభాతవార్త :** బిటిరోడ్డు నిర్మాణపు పనుల్లో నాణ్యతను పాటించాలని పరిగి ఎమ్మెల్యే,వికారాబాద్‌జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి సూచించారు.పూడూరు మండలం పరిధిలోని కంకల్,లాల్‌పహాడ్ ఆర్‌అండ్‌బి బిటిరోడ్డు పున:నిర్మాణం కోసం రూ.15.26 కోట్ల నిధులు మంజూరి అయి నిర్మాణపు పనులు చేపట్టిన సందర్భంగా శనివారం బిటిరోడ్డుపనులు,కంకల్ వాగుపై నూతనంగా నిర్మించిన వంతెనను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంకల్,లాల్‌పహాడ్‌ఆర్‌అండ్‌బి బిటిరోడ్డు నిర్మాణపు పనులు పూర్తి అయితే ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి,ఆనందం,ప్రధాన కార్యదర్శి పెంటయ్య, మాజీ సర్పంచ్ ఎన్కెపల్లి రాములు,నాయకులు వీరేష్,అబ్జల్ పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్


ధరణి సమస్యలపై అధికారులకు సూచనలు చేస్తున్న తహసీల్దార్

**చౌడపూర్ మార్చి2,ప్రభాతవార్త :** కొన్నేళ్లుగా ధరణి సమస్యల పరిష్కారం కోసం వేచి చూస్తున్న రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చౌడపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో,తహసీల్దార్ ప్రబులు ఆధ్వర్యంలో ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ ప్రబులు మాట్లాడుతూ...పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని,ముందు దరఖాస్తు చేసుకున్న 186 దరఖాస్తుదారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి,సమస్యల పరిష్కారం కొరకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.దర ఖాస్తులు చేసుకున్న రైతులు తహసీల్దార్,కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని అన్నారు.సమావేశంలో ఎస్ఏ వెంకటగిరి,ఆర్ఐ లింగప్ప,కార్యాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

## శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తులకు అన్నదానం

### సాయిపుత్ర హోమ్స్ అధినేత శంకర్‌యాదవ్

**తాండూరు, మార్చి 2, ప్రభాతవార్త :** తాండూరు పట్టణానికి చెందిన సాయిపుత్ర హోమ్స్ అధినేత శంకర్‌యాదవ్ శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తులకు, శివస్వాములకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం నుండి నాలుగు రోజుల పాటు భక్తులకు, శివస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శంకర్‌యాదవ్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు అన్నదాన కార్యక్రమంతో పాటు సాయంత్రం 7గంటలకు శివ భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత 7సంవత్సరాలగా శ్రీశైలంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శంకర్‌యాదవ్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గంగాధర్ స్వామి, వికారాబాద్ జిల్లాకు చెందిన వాస్తు జ్యోతిష్యులు విశ్వం పంతులు బృందం ఆశీర్వచనాలు తీసుకొని శ్రీశైలం దేవాలయ ఈఓ పెద్దిరాజు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి రోజు సుమారు 10వేల మంది భక్తులకు ప్రసాద వితరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. తాండూరు ప్రాంత ప్రజలను ఎళ్లవేళల సుఖ సంతోషాలతో, ఆయుఆరోగ్యాలతో ఉండాలని దేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్, బంటారం మాజీ ఎంపీపీ రాములు యాదవ్, ఓయు విద్యార్థి సంఘం నాయకులు కుర్వ విజయ్, కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్, మిత్రబృందం సభ్యులు జొన్నల వినోద్‌కుమార్, కుర్వ మనోహార్, ప్రేమ్ కుమార్, బంటు మల్లప్ప, అరవింద్, వేణుగోపాల్‌రెడ్డి, కుటుంబసభ్యులు రాము తదితరులు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శంకర్‌యాదవ్



రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన దివంగత శ్రీపాదరావు ఫోటో గ్యాలరీని తిలకిస్తున్న కెఎల్ఆర్

## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం : కెఎల్ఆర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త :** శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయమని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మాజీ శాసన సభాపతి, దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలకు హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఆయన సేవలను గుర్తుగా రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని తిలకించారు. శాసన సభాపతిగా ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారి ఆయన అందించిన సేవలను కొనియాడారు.

## గురుకుల ఉపాధ్యాయుడిగా మైల్వార్ వాసి

**బషీరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త :** చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఎంపిక అవ డం చాలా సంతోషంగా ఉందని బాలకృష్ణ తెలిపారు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు మైల్వార్ ప్రభుత్వ పాఠశాలలో చదు వుకున్నానని, ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో పీజీ చేసి పోటీ పరీక్షలకు సిద్ధమై టీజీటీ బయోసైన్స్‌లో ఉపాధ్యాయ అర్హత సాధిం చడం గర్వకారణంగా ఉందన్నారు. తమది ఓ మధ్యతరగతి కుటుం బం అని పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న మైల్వార్ గ్రామ స్తులు స్నేహితులు బాలకృష్ణకు అభినందనలు తెలిపారు.

## బాణావత్ చందు చారిట్రబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం



**తలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త :** బాణావత్ చందు చారిట్రబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ బాణావత్ భీంలాల్ నాయక్ తన ట్రస్టు నుంచి లక్షరూపాయలతో సిసి కెమెరాలను ప్రారంభించడం జరిగింది. బాణావత్ చందు చారి ట్రబుల్ ట్రస్ట్ సేవలో ఇంకా ముం దుకు వెళ్లాలని కోరుకుంటున్నాని తెలిపారు. ఈ సందర్భంగా తలకొం డపల్లి మండల్ గిరిజన ఐక్యవేదిక జనరల్ సెక్రటరీ బాణావత్ శ్రీరామ్‌నాయక్ మరియు భాణావత్ శ్రీను నాయక్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తదితరులు ట్రస్టుకు అభినందనలు తెలిపారు.

## మధ్యాహ్న భోజనంతో చర్మసమస్యలు

### పాఠశాలలో ఆలస్యంగా వెలుగు చూసిన వైనం



కంసాన్‌పల్లి బి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు



**బషీరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజనం తిన్న పిల్లలు చర్మ సమస్యలతో బాధలు పడుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల ప్రకారం.. బషీరాబాద్ మండల పరిధిలోని కంసాన్‌పల్లి బి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు గత శనివారం మధ్యాహ్న భోజ నం చేసిన విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో విధుల్లో ఉన్న ఉపాధ్యాయురాలు పూజ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఒక ప్రైవేట్ వాహనంలో బషీరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసు కువెళ్లి చికిత్సను అందించారు. మధ్యాహ్న భోజనం వల్ల సమస్య తలెత్తిందని ఆసుపత్రి సిబ్బంది తెలిపినట్టు విద్యార్థులు పేర్కొన్నారు. ఈ విషయం మీడియాకు తెలియకుండా వారం రోజులు దాచిపెట్టగా ఎట్టకేలకు శనివారం రోజు బట్టబయలైంది. ఈ ఘటన అనంతరం విద్యార్థులు ప్రతిరోజు తమ ఇంటి నుంచి టిఫిన్లు తీసుకువచ్చి తింటు న్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచిచూడాలి.

### డయాబెటిస్‌రోగులు ప్రతిరోజు ఆహారంలో ఇవితీసుకోవాలి

డయాబెటిస్ నిర్వహణను మెరుగుపరచడంలో సహాయపడే మూడు ఆహారాల గురించి తెలుసుకుందాం. ఒకగుప్పెడు బాదంపప్పులను తీసుకోవడంవల్ల ప్రమాదకరంగా లేని మధుమేహం ఉన్న వ్యక్తులకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలికంగా రక్తంలో చక్కెర నియంత్రణకు ప్రయోజనం చేకూరుతుంది. జీవక్రీ యను పెంచడంలో బాదం కూడా సహాయపడుతుంది. తత్ఫలితంగా క్యాలరీలను వేగంగా బర్నింగ్ చేయడం సాధ్యమవుతుంది. మధు మేహం ఉన్నవారికి గుండె జబ్బు లు వచ్చే ప్రమాదాన్ని ఎక్కువగా ఎదుర్కొంటారు. బాదంలో విటమిన్ ఇ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి గుండె సమస్య లను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మన ఆహారంలో ఆకుకూరలను చేర్చు కోవడం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి.

# ప్రయాణికులకు సరిపడా బస్సులు నడుపుతాం

### సికింద్రాబాద్ డివిజన్ మేనేజర్ భీంరెడ్డి



కీసరగుట్ట బస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న సికింద్రాబాద్ డివిజన్ మేనేజర్ భీంరెడ్డి

**కీసర,మార్చి2,ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు వచ్చే ప్రయాణికులకు సరిపడా బస్సులను నడుపుతామని సికింద్రాబాద్ డివిజన్ మేనేజర్ భీం రెడ్డి అన్నారు. శనివారం కీసరగుట్టలో ఆర్‌టిసి డిఎం లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రికి కుషా యిగూడ డిపోతో పాటు నగరంలోని అన్ని డిపోల నుండి బస్సులను నడుపుతామని అన్నారు. నగరం లోని అన్ని ప్రాంతాల నుండి మహాశివరాత్రి సం దర్భంగా బస్సులను నడుపుతామని తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు 24 గంటలు ప్రజలకు బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపె ట్టిన మహలక్ష్మీ పధకం ఈ మహాశివరాత్రికి నడిచే బస్సులకు వర్తిస్తుందన్నారు. మహిళలకు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో డిప్యూటి ఆర్ఎం సురేష్ చౌహాన్, కుషా యిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్, చెంగిచర్ల డిపో మేనేజర్ కవిత, హకీంపేట్ డిపో మేనేజర్ బా హుబూతి, కండక్టర్ మదూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలి

### సమీక్షలో ఎంపిపి సూచనలు

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:** వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు నీటి సమస్య రాకుండా తగిన నివారణ చర్యలు చేపట్టాలని ఎంపిపి ఏనుగు సుద ర్శణ్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిపి చాం బర్‌లో శుక్రవారం ఆయన ఎంపిడిఓ గీతారెడ్డితో కలిసి పంచాయతీ కార్యద ర్శులతో నీటి సమస్యపై సమీక్ష నిర్వహించారు. మిషన్‌భగీరథ నీరు ప్రతిఇంటికి సరఫరా అయ్యేలా గ్రామ ప్రత్యేకాధికారులు, గ్రామకార్యదర్శులు తగిన శ్రద్ధ చూపాలన్నారు. బోర్లను, బోర్ మోటార్లకు మరమ్మత్తులు చేయించి జనవనరు లను వినియోగంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. గ్రామాల్లో నీటి పైపులైను ఏర్పాటు, మోటార్ల కొనుగోలు అవసరమైతే ఆర్‌డబ్ల్యుఎస్ అధికా రులకు ప్రతిపాదనలు పంపించాలని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థుల ఉన్నత లక్ష్యాలకు ఎన్‌ఎస్‌ఎస్ దోహదం



ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో పాల్గొన్న వాలీంటర్లకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న యువజన అధికారి సైదా రామావత్

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:** విద్యార్థుల జీవితాల్లో నిర్దేశించుకున్న లక్ష్యా లను సాధించుకోవడానికి ఎన్‌ఎస్‌ఎస్ పథకం ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడాశాఖల అధికారి సైదా రామావత్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వాలీంటర్లు దత్తత గ్రామాల్లో నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిభిరం శనివారం ముగిసింది. ఏయూ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 అవుషాపూర్, యూ నిట్-2 ఎదులాబాద్ గ్రామాల్లో వాలీంటర్లు గత వారం రోజులుగా శిభిరం నిర్వ హించగా ముగింపు కార్యక్రమంలో వాలీంటర్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలశాఖ అధికారి సైదా రామావత్ ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా విద్యార్థులకు సేవా, క్రమశిక్షణ అలవాటు కావడంతో పాటు పొందిన సర్టిఫికేట్‌కు ఉద్యోగాల నియామకాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ విభాగం సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశ, అనురాగ్ కళాశాల ప్రిన్సిపల్ అనుపమ, ఏయూ అడ్మిషన్స్ డీన్ మహి పతి శ్రీనివాస్‌రావు, అగ్రికల్చర్ డీన్ నారాయణరెడ్డి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి విష్ణువందనలు మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ ప్రాధాన్యత, ఉపయోగాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రామ్ అధికారులు పి.నవీన్, కిరణ్‌కుమార్, వాలీంటర్లు పాల్గొన్నారు.

## పార్కు స్థలంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి వేసిన రోడ్డును తొలగించిన మున్సిపల్ అధికారులు



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని లే అవుట్ పార్కు స్థలంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి వేసిన రోడ్డును తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

**మేడ్చల్, మార్చి 2. ప్రభాతవార్త :** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని తన కళాశాలకు ఓ లే అవుట్‌లోని పార్కు స్థలంలో నుండి వేసిన రోడ్డును శనివారం మున్సిపల్ అధికారులు తొలగించారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో హెచ్‌ఎండీఏ లే అవుట్‌లోని పార్కు స్థలం నుండి గత కొన్ని రోజుల క్రితం మున్సిపాలిటీలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు రోడ్డు వేశారు. కాగా పార్కు స్థలాన్ని అక్రమించి మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అక్రమంగా రోడ్డు వేశాడని, ఈ రోడ్డును తొలగించాలని మున్సిపల్ వార్డు సభ్యుడు సాయిపేట శ్రీనివాస్ అధికా రులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అధికారులు విచారణ చేపట్టి ఇచ్చిన నివేదికతో రోడ్డును తొలగించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేయగా శనివారం మున్సిపల్ కమిషనర్ రాములు సిబ్బందితో కలిసి జేసీబీలతో ఆ రోడ్డును తొలగించాడు. కాగా సీఎం రేవంత్‌రెడ్డి గతంలో చెప్పిన విదంగా మల్లారెడ్డిపై రివైంజ్ చర్యలు జరుగుతున్నాయని పలువురు బహిరంగంగా చర్చించుకుకోవడం గమనార్హం. ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఇప్పుడే చర్యలు ప్రారంభమైయ్యాయని ఇక ముందు కూడ ఇంకా ఉంటాయని ఆరోపనలు వెలువడుతున్నాయి.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**కీసర,మార్చి2,ప్రభాతవార్త:** పల్స్ పోలియోను విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి రఘునాధస్వామి అన్నారు. శనివారం కీసరలోని పిహెచ్‌సి సెంటర్‌ను సందర్శించి ఎన్‌ఐడి పల్స్ పోలియో కార్యక్రమానికి సంబందించిన పనులను పరిశీ లించి వైద్యాధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియోను వైద్య సిబ్బంది విజయవంతం చేయా లన్నారు. పల్స్ పోలియోను చిన్న పిల్లలకు ఇంటింటికి తిరిగి వేయాలన్నారు. అనంతరం కీసరగుట్టను సందర్శించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంభావ్య ప్రదేశాలను పరిశీలించారు. అత్యవసర వైద్య శిబిరాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలలో ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కీసర వైద్యాధికారి సరిత, డాక్టర్లు మనుపప్పన్, స్వప్నారెడ్డి తదితరు లు పాల్గొన్నారు.



కీసర పిహెచ్‌సి సెంటర్‌ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి రఘునాధస్వామి

## సెప్టిక్‌ట్యాంక్, పార్కు స్థలాన్ని కాపాడాలి

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని హెచ్‌ఎండిఏ వెంచర్‌లో ఉన్న సెప్టిక్‌ట్యాంకు, పార్క్ స్థలం ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహి పాల్‌రెడ్డి ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్‌ఎఫ్ సీనగర్ చౌరస్తాలో సర్వేనంబర్లు 245, 237 లలోని హెచ్‌ఎండిఏ వెంచర్‌లో ఎదులాబాద్ రోడ్డు పక్కన వదిలివేసిని సెప్టిక్‌ట్యాంకు, పార్కు స్థలాన్ని చదును చేసి మట్టిపోసి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గతంలో కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకొని ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. వెంచర్‌లో ఖాళీ స్థలాలు, సెప్టిక్‌ట్యాంక్, పార్కు స్థలాలను పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మహిపాల్‌రెడ్డి కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

## మహిళా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న రాచకొండ షీటీమ్స్ డీసీపీ ఉషావిశ్వనాథ్

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని రాచకొండ షీటీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని ఇబ్రహీంపట్నం సాంఘీక సంక్షేమ మహిళా డి గ్రీ కళాశాలలో ఆమె రాచకొండ భద్రతా మండలి ఆకృతి కార్యక్రమంలో భాగంగా 3వ బ్యాచ్ కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు-2024 సందర్భంగా మహిళా ఫోరం-షీరా కార్యక్రమంలో భాగంగా రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ కమీషనరేట్ ఆకృతి సహకారంతో ఇక్కడ విద్యార్థులకు ఉచిత టైలరింగ్ శిక్షణను ఇస్తున్నారు. 25 మంది విద్యార్థుల బ్యాచ్ కుట్టుశిక్షణ పొందుతున్నారని అనంతరం అవగాహన కల్పి ంచారు. ఈసందర్భంగా షీటీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ మాట్లాడుతూ యువత సైబర్ దాడుల నుంచి రక్షించుకునే విధానంపై పలు సూచనలు చేశారు. విద్యార్థులు కేరీర్‌పై దృష్టి పెట్టాలని చక్కటి భవిష్యత్ కోసం అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ రాధిక మాట్లాడుతూ రాచకొండ భద్రతా మండలి చేపడు తున్నా కార్యక్రమాలను అభినందిస్తూ విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా తోడ్పాటును అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్య క్రమంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఫోరం సమన్వయకర్తలు మన్నె అర్చన, నందిత, ఆర్‌కెఎస్‌సీ ముఖ్య సమన్వయకర్త సావిత్ర, ఫోరం సభ్యులు రజని, రాధిక, స్వర్ణ, నిఖిల్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ జీరో బిల్లుల జారీ ప్రారంభం



ఘట్‌కేసర్ అంబేద్కర్‌నగర్‌లో జీరో బిల్లు జారీ చేస్తున్న విద్యుత్ డిఈ భాస్కర్‌రావు, అధికారులు

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించిన వారికి జీరో బిల్లులను ఇస్తున్నామని కీసర డిఈ భాస్కర్‌రావు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డి గూడ, అంబేద్కర్‌నగర్‌లో విద్యుత్ అధికారులు ఉచిత విద్యుత్ బిల్లుల జారీని ప్రారంభించారు. గృహజ్యోతి పథకంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా గృహ వినియోగదారులకు జిరో బిల్లును అందజేశారు. కీసర డీఈ ఎల్.భాస్కర్‌రావు, ఘట్‌కేసర్ ఏడిఈ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ సతీష్‌కుమార్, కౌన్సిలర్ కొమ్మిడి అనురాధలు పలు ఇళ్లకు వెళ్లి జిరో కరెంట్ బిల్లులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి నెలలో 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించిన వినియోగదారులకు జిరో బిల్లు జారీ చేసి కరెంట్ బిల్లు చెల్లించవద్దంటూ సూచించారు.

## ఏయూలో ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన

**ఘట్‌కేసర్, మార్చి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఏయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో హీటింగ్ వెంటిలేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ పై ఉపన్యాసం నిర్వహించారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ హీటింగ్ రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ ఇంజనీర్స్ క్లబ్ ఆద్వర్యంలో హీటింగ్ వెంటిలేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్‌పై ధనుష్ ఇంజనీరింగ్ సర్వీసెస్ డైరక్టర్ ఎం.చంద్రశేఖర్‌పై ప్రసంగించారు. హెచ్‌వివిసి ప్రయోజనాలు, ఉపాధి అవకాశాలపై వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్ చలపతి, అధ్యాపకులు ఎస్.మధు, సరిత, సహాయ ప్రొఫెసర్లు అరుణ్‌రెడ్డి, నీరజ, సందీప్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఏయూలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్



మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## భారతీయ సనాతన ధర్మం గొప్పది

### మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**చేవెళ్ల,మార్చి 2 ప్రభాతవార్త :** భారతీయ సనాతన ధర్మం గొప్పదని భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ కళాశాల పేరుతో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసత్యం నుంచి సత్యానికి, చీకటి వెలుగులోకి మృత్యువు నుంచి అమరత్వానికి విడిచి పెట్టమన్న ఈ మాటలు సనాతన ధర్మంలోనివన్నారు. ఈ ఆలోచన నాలుగైదు వేల సంవత్సరాల క్రితం నుంచి ఉన్నాయన్నారు. వీటికి కుల, మతాలకు సంబంధం లేదన్నారు. ఇంత గొప్ప ఆలోచనలు కేవలం భారతదేశానికి మాత్రమే కలవన్నారు. అణుశక్తిని కనిపెట్టింది యూరప్ కాదన్నారు. వేలా ది సంవత్సరాల క్రితం భారత్ కనిపెట్టిందన్నారు. ఎన్నో కారణాలతో భారతదేశ గొప్పతనం, సైన్స్ మర్చిపోయామన్నారు. ఆ క్రమంలో స్వా తంత్ర్యం కూడా కోల్పోయామన్నారు. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ముందుకు సాగుతున్నామన్నారు. గత వద్దేళ్లలో భారతదేశం ఏవిధంగా ఉండేదో గుర్తించాలన్నారు. భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. నేషన్స్ ఫస్ట్ దృక్పథంతో ముందుకు సాగుతుండటంతో పదేళ్లలో పది నుంచి ఐదో స్థానానికి వచ్చామన్నారు. ఇంకో రెండేళ్లు ఉంటే మూడోస్థానానికి వచ్చేస్తామన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు అవుతుందన్నారు. ఆ సమయానికి ప్రపంచంలోనే భారతదేశం నెంబర్ వన్‌గా ఉండాలన్న ధ్యేయంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అడుగులు వేస్తున్నారన్నారు. మన పిల్లలే మన భవిష్యత్తు అన్నారు. దేశం ముందుకు వెళ్లాలంటే, పిల్లల ఆరోగ్యం ముఖ్యమన్నారు. దీంతో పాటు మంచి విద్య అవసరమన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రపంచంలో అతిపెద్ద కంపెనీల సీఈవోలు, ఎండీలు భారతకు చెందిన వారేనన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలే ఇందుకు ఉదాహరణ అన్నారు. గతంలో నాలెడ్జ్‌కు ప్రాధాన్యత ఉండేదన్నారు. ఇప్పుడు కమ్యూనికేషన్‌కు ప్రాధాన్యత పెరిగిందన్నారు. అందుకే ఏం మాట్లాడిన కాన్ఫిడెన్స్‌తో మాట్లాడా లన్నారు. సీబీఎస్ఈ సిలబస్ ఉన్న ఈ స్కూల్ చేవెళ్లలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. భాష సంస్కృతి సంప్రదాయాలను మర్చి పోకూడదన్నారు. మా తండ్రి ఎంత ఎత్తుకు ఎదిగినా గ్రామాన్ని మర్చి పోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కె.నరేష్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, కరస్పాండెంట్ లావణ్య నరేష్, డైరెక్టర్ హనుమంతరావు, మౌనిక వెంకటరెడ్డి, హరికృష్ణ, ప్రిన్సిపాల్ మానవ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణను వినియోగించు చేసుకోవాలి



మాట్లాడుతున్న రోటరీ క్లబ్ అధ్యక్షులు గోపికృష్ణ

**షాబాద్, మార్చి 2, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువత వృత్తి నైపుణ్య శిక్షణను సది ్వనియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు గోపికృష్ణ, మాజీ అధ్యక్షులు చేవెళ్ల స్వామి తెలిపారు. శనివారం వారు మాట్లా డుతూ....షాబాద్ మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులు, మహిళలకు రోటరీ క్లబ్ చందానగర్ వారి ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు ఇవ్వడానికి ముందుకు వచ్చామన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్, అకౌంటింగ్, ఎలక్ట్రిషన్, టైలరింగ్ మొదలగు వృత్తులలో పూర్తిగా ఉచిత శిక్షణ నిర్వహించి వారికి సొంతంగా ఆర్థికంగా నిలబడేలా తయారు చేస్తామన్నారు. ఆసక్తి కలవారు షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నేడు ఆదివరాం మీ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నెం.9866 378835లకు సంప్రదించాలన్నారు. నిరుద్యోగ యువత ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలి

**షాబాద్, మార్చి 2, ప్రభాతవార్త :** ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని పోతుగల్ పంచాయతీ కార్యదర్శి ఆశోక్ అన్నారు. శనివారం పోతుగల్ గ్రామంలో ఇంటి పన్నులు వసూల్ చేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామస్థులందరూ ఇంటి పన్నులు చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నియామక పత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భీంభరత్

**షాబాద్, మార్చి 2, ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీంభరత్ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని చిన్నసోలిపేట్ గ్రామానికి చెందిన నరేందర్‌ను షాబాద్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు. అనంతరం ఆయనకు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీంభరత్ నియామక పత్రా న్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లగడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అదేవిధంగా మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, నాయకులు చింపుల సత్యనారాయణరెడ్డి, పెంటారెడ్డి, రాహుల్‌గుప్తా, బాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

### పామ్ ఆయిల్‌తో ప్రయోజనాలు బోలెడు

ఆయిల్‌ఫామ్ చెట్టు యొక్క పండు నుంచి తీసుకోబడిన వైవిధ్యమైన మరి యు విస్తృతంగాఉపయోగించే వెజిటేబుల్ నూనె పామాయిల్ దాని ప్రత్యే క లక్షణాలు మరియు విభిన్న రకాల వినియోగాల కారణం గా ఇది ప్రపం చ వ్యవసాయ మరియు ఆహార పరిశ్రమలలో కీలకమైన స్థానాన్ని కలిగి ఉంది. ఆయిల్‌ఫామ్ చెట్లు పశ్చిమ ఆఫ్రికాలో 149 సంవత్సరాల క్రితం 1875లో కనుగొనటం జరిగింది.